తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
సోమవారం
10 నవంబర్ 2025
పేజీలు : 08

## ఖానాపూర్‌లో వినూత్న రీతిలో

# జట్టక్క పండుగ

- పాత చీపురు, చాటలు, చెప్పులు, బట్టలతో ఊరేగింపు
- జట్టక్క వెళ్లిపో.. లచ్చక్క రా.. నినాదాలతో దద్దరిల్లిన పట్టణం



ఖానాపూర్ నవంబర్ 09 (జనం సాక్షి) : జట్టక్క వెళ్ళిపో.. లచ్చక్క రా.. నినాదాలతో నియోజకవర్గ కేంద్రంలో ఆదివారం పట్టణ ప్రజలంతా జట్టక్క పండుగను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి ఆచారంగా వస్తున్న జట్టక్క పండగను నిర్వహించుకోవడం ఆనవాయితీ. పట్టణ ప్రజల బాగోగుల కోసం పాడి పంటలు సమృద్ధిగా పండాలన్న ఆకాంక్షతోపాటు దీర్ఘకాలిక సమస్యలు దూరమవుతాయనే అపార నమ్మకంతో ప్రజలు ఈ పండుగను నిర్వహిస్తుంటారు. ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి జరుపుకొని ఈ పండగలో మాసి పోయిన చినిగిన,పాత బట్టలతోపాటు పనికిరాని చెప్పులు చీపుర్లను చేత పట్టుకొని ఊరేగింపుగా పట్టణంలోని పలు వీధుల్లో ఊరేగింపుగా తరలి వెళ్లి గ్రామ సరిహద్దు పొలిమేరలో వాటిని వదిలిపెట్టి రెంకొని వాగులో స్నానాలు ఆచరించి ఖరీఫ్ పంటలు వచ్చే నూతన ధాన్యపు మొలకలను ఇంటికి తీసుకువచ్చి పూజా మందిరంలో పెట్టి లక్ష్మీదేవిని కొలిచి తీయటి ఆహారాన్ని నైవేద్యంగాఉంచి పూజించారు. జట్టక్క ఊరేగింపులో పాడైపోయిన పాత వస్త్రాలు ధరించి చెప్పు చీపురులతో ఒకరిపై ఒకరు కొట్టుకుంటూ జట్టక్క వెళ్లిపో.. లచ్చుక్క రా.. (లక్ష్మక్క) నినాదాలు చేస్తూ డప్పు చప్పులతో నృత్యలతో పట్టణ ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ జట్టక్క పండుగను ఖానాపూర్, తిమ్మాపూర్, గ్రామాభివృద్ధి కమిటీల ఆధ్వర్యంలో జరగగ పార్టీల కతీతంగా నాయకులు పాల్గొని ప్రతి ఇంటి నుంచి ఒకరు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ విడిసి సభ్యులు మైలారపు గంగాధర్, లాండేరి కిషన్, డబ్బా శ్రీనివాస్, చంద్రహాస్, కస్తూరి మహేష్, తిమ్మాపూర్ విడిసి అధ్యక్ష, కార్యదర్శులు బిసి రాజన్న, ద్యావతి రాజేశ్వర్, కరిపే శ్రీనివాస్, సిరిపురం నాగరాజు, మంత్రరాజ్యం దేవేందర్, నాగేందర్, లింగన్న లతోపాటు మాజీ మున్సిపల్ చైర్మన్ లు అంకం రాజేందర్, రాజురా సత్యం, హిందూ ఉత్సవ కమిటీ అధ్యక్షులు మంత్ర రాజ్యం సురేష్, పడాల రాజశేఖర్, కొత్తపల్లి సురేష్, నిమ్మల రమేష్, రాజేశ్వర్, లక్ష్మణ్, అడ్డగట్ల రాజన్న, శెట్టి శ్యామ్ మోహన్ రావు, మాజీ కౌన్సిలర్లు కుర్మ శ్రీనివాస్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కావలి సంతోష్, నాయకులు పరిమి సురేష్, నాయిని సంతోష్, మదిరె సత్యనారాయణ, జొన్నలకు శంకర్, తదితరులు పాల్గొన్నారు.






# పాలిటిక్స్ పక్కా చేస్తా..

- ఆడబిడ్డలు రాజకీయం చేస్తే ఎలా ఉంటుందో చూపిస్తా
- పాలకపక్షం ప్రతిపక్షం పనిచేయటం లేదు
- 20 ఏళ్లు టిఆర్ఎస్ లో పనిచేస్తే అవమానకరంగా బయటికి పంపారు
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

వరంగల్ బ్యూరో, నవంబర్ 09 (జనం సాక్షి) : 'నేనుపాలిటిక్స్ పక్కా చేస్తా..ఆడబిడ్డలు రాజకీయం చేస్తే ఎలా ఉంటుందో చూపిస్తా .. కానీ దానికి ఇంకా సమయం ఉందని ప్రస్తుతం ప్రజల సమస్యలపైనే పోరాటం చేస్తా'నని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. ఆదివారం గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్లో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు.

వార్త మెయిన్ 7లో

# పచ్చని చెట్లపై గొడ్డలి వేటు!

- అక్రమంగా తరలుతున్న కలప దుంగలు...
- గ్రామాల్లో కొనసాగుతున్న దళారుల దందా...
- చోద్యం చూస్తున్న అటవీ శాఖ అధికారులు...

చెన్నారావుపేట, నవంబర్ 9 (జనంసాక్షి) : తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఏడాది ప్రతిష్టాత్మకంగా హరితహారం, వన మహోత్సవం కార్యక్రమాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుంది. అంతేకాక రోడ్లకు ఇరువైపుల, వ్యవసాయ భూముల వద్ద మొక్కలను నాటిస్తూ అదేవిధంగా ఇంటింటికి మొక్కలను పంపిణీ చేస్తూ వాటిని నాటి బాధ్యతగా సంరక్షించాలని కోరుతూ ఒక వైపు హంగు ఆర్భాటాలతో ప్రచారం చేస్తుంది. అంతేకాక అటవీ శాఖ అధికారులు కూడా పెద్ద మొత్తంలో రోడ్లకు ఇరువైపుల మొక్కలను నాటి సంరక్షిస్తున్నారు. కానీ అందుకు విరుద్ధంగా మండలంలోని పలు గ్రామాలకు చెందిన కొందరు దళారులు యదేచ్ఛగా పచ్చని చెట్లపై గొడ్డలి వేటును వేస్తున్నారు.

వార్త మెయిన్ 7లో



## గణపురంలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



**గణపురం, నవంబర్ 09 (జనంసాక్షి):** మండల కేంద్రంలో భూపాల పల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జన్మదిన వేడుకలు ఆదివారం కాంగ్రెస్ పార్టీ మండల ప్రెసిడెంట్ రేపాక రాజేందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచలు, సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీలు, గ్రామ కమిటీ మహిళా లీడర్లు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ రూ.32 వేల చెక్కు పంపిణీ



**చెన్నారావుపేట, నవంబర్ 9(జనంసాక్షి):** బాధితుడికి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు రూ. 32 వేలను కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి వెంకట్ రెడ్డి ఆదివారం పంపిణీ చేశారు .మండలంలోని పాపయ్యపేట గ్రామంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో మహమ్మద్ జానిమియాకు మంజూరైన రూ. 32 వేల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు ఉప్పరి కొముంయ్య, చెన్నారావుపేట సొసైటీ డైరెక్టర్ మజ్జిగ రాంబాబు, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ అమిరుద్దీన్, గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ మండల రవి, గ్రామ ఉపాధ్యక్షులు అబ్బదాసి సదాకర్, యూత్ నాయకులు వినోద్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కన్నం కుమార్, కోరే అశోక్, బుడిగె వెంకటేశ్వర్లు, కందాల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## ముక్తీశ్వర స్వామిని దర్శించుకున్న సినిమా నటుడు రఘునందన్



**కాళేశ్వరం , నవంబర్ 9, (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ప్రముఖ పుణ్య క్షేత్రం కాళేశ్వరంలో తెలుగు సినిమా నటుడు రఘునందన్ స్వామి వారికీ ప్రత్యేక పూజలు జరిపారు. ఉదయాన్నే కాళేశ్వరం విచ్చేసిన ఆయన గోదావరి లోవసననం ఆచరించి గర్భ గుడిలో అభిషేకం చేసుకున్నారు.అనంతరం ఆలయ అర్చకులు ఆయనకు వేద ఆశీర్వచనం చేసి స్వామి వారి శేష వస్త్రాలు , ప్రసాదం అందించారు. ఆయన చాలా తెలుగు సినిమాల లో నటించారు. ప్రత్యేకంగా గుండెజారి గల్లంతయ్యిందే , పటాస్ లాంటి మరెన్నో సినిమాలలో నటించాడు. ప్రస్తుతం సాయి కుమార్ కుమారుడు ఆది సినిమాలో పోలీస్ గా నటిస్తున్నాను అని రఘునందన్ తెలిపాడు.వారి వెంట కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ మహదేవపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాజబాబు ఉన్నారు.

## బాధితుని పరామర్శించిన బోథ్ మాజీ ఎమ్మెల్యే



**నేరడిగొండ నవంబర్ 9 (జనంసాక్షి):** మండలంలోని వాడూర్ గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు ఊపు పోశెటి అనారోగ్యంతో బాధ పడుతున్న విషయం తెలుసుకొన బోథ్ మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు ఆదివారం రోజున బాధితుడి ఇంటికి వెళ్లి పరామర్శించారు.ఆరోగ్యం పట్ల అడిగి తెలు సుకున్నారు.బాధితున్ని మనోధైర్యం ఇచ్చారు. తొందరగా కోలుకోవాలని ఆ దేవుడిని ఆకాంక్షించారు.పరామర్శలో భాగంగా ఎమ్మెల్యే వెంట లైవ్ జిల్లా అధ్యక్షుడు మహేందర్ జాదవ్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దావుల భోజన్న బుచన్న గంగారెడ్డి రాములు తదితరులు ఉన్నారు.

# పీడిత ప్రజల విముక్తికి నూతన ప్రజాస్వామిక విప్లవమే ఏకైక మార్గం

- ఖిలా వరంగల్‌లో కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 41వ వర్ధంతి సభ



**వరంగల్ ఈస్ట్, నవంబర్ 09 (జనంసాక్షి):** సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ నవంబర్ 1 నుండి 9 వరకు అమరవీరుల సంస్మరణ సభలు జరపాలని ఇచ్చిన పిలుపుమేరకు ఆదివారం ఖిలా వరంగల్ పడమరకోట లోని విద్యార్థి అమరవీరుల స్థూపం వద్ద సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కేంద్ర కమిటీ కార్యదర్శి ప్రధాన కార్యదర్శి గోదావరి లోయ ప్రతిఘటనా పోరాట నిర్మాత కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 41వ వర్ధంతిని ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా జరిపారు. న్యూ డెమోక్రసీ పార్టీ గ్రేటర్ వరంగల్ కార్యదర్శి రాచర్ల బాలరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి ఎలకంటి రాజేందర్ జిల్లా అధికార ప్రతినిధి గంగుల దయాకర్ మానవ హక్కుల వేదిక జిల్లా నాయకులు బండి కోటేశ్వరరావు పిడిఎస్యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గుర్రం అజయ్ మర్రి మహేష్ లు మాట్లాడారు. ముందుగా విప్లవోద్యంలో అసువులు బాసిన నాయకులకు నివాళులర్పించారు.అనంతరం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి విద్యార్థి దశ నుండి కమ్యూనిస్టు ఉద్యమాల్లో పాల్గొన్నార ని సిపిఐ సిపిఎం రివిజనిస్టు రాజకీయాలను వ్యతిరేకిస్తూ దేశ వ్యాప్తంగా, విప్లవకారులను ఏకం చేస్తూ సిపిఐ ఎంఎల్ పార్టీ ఏర్పాటుకు కృషి చేశాడని వారు అన్నారు , అంతేకాక గోదావరి నది పరివాహక ప్రాంతంలోని అటవీ మైదాన ప్రాంతాలలో గిరిజన గిరిజనేతర పేదలను కూడగట్టి ప్రతిఘటనా పోరాటాలు నిర్మించి 10 లక్షల ఎకరాలకు పైగా పేద ప్రజలు సాగు చేసుకొనుటకు నాయకత్వం వహించాడని వారు తెలిపారు.నేడు కేంద్రంలోని మోడీ అమిత్ షాల ప్రభుత్వం పార్లమెంటును అడ్డం పెట్టుకొని బ్రాహ్మణీయ హిందూ ఫాసిస్టు విధానాలను అమలు చేస్తూ అమెరికా తదితర సామ్రాజ్యవాద దేశాలకు దళారీగా పనిచేస్తుందని వారు విమర్శించారు. మధ్యభారతంలో అమలు జరుపుతున్న ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో, అరుణోదయ నాయకులు నళిగంటి విజయ పాల్ బండి కుమార్ బన్న నర్సింగ్గం మహమ్మద్ ఖాన్ గద్దల ప్రభాకర్ గండ్రతి హరిబాబు మైదం సంజీవ సుద్దాల వీరయ్య మన్ని నారాయణ, సాంబయ్య బండి వెంకటేశ్వర్లు లతోపాటు పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# ఐదుగురు సభ్యులు గల దొంగల ముఠా అరెస్ట్

- అరెస్టు చేసిన నిందితుల నుంచి 3 లక్షల 48 వేల నగదు, 6 సెల్ ఫోన్లు స్వాధీనం
- కేసు వివరాలు వెల్లడించిన కాటారం డీఎస్పీ ఏ. సూర్యనారాయణ



**కాటారం నవంబర్ 9 (జనంసాక్షి):** జల్సాలకు అలవాటు పడి దొంగతనాలు చేస్తున్న ఐదుగురు సభ్యులు గల దొంగలను పట్టుకున్నట్లు డిఎస్పి ఏ సూర్యనా రాయణ తెలిపారు. శనివారం రాత్రి కాటారం డిఎస్పీ కార్యాలయంలో ఆయన వివరాలు వెల్లడించారు. తక్కువ ధరకు బంగారం ఇస్తానని నమ్మబలుకుతూ కాటారంలో ఓ సూపర్ మార్కెట్ యజమానినీ ఆర్థికంగా మోసం చేసి, మరియు కాటారం మండలంలో పరిధిలోని నస్తురుపల్లి వద్ద ఓ వ్యక్తిపై భౌతిక దాడి చేసి, దారి దోపిడికి పాల్పడ్డ వారిని పట్టుకు నేందుకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే IPS ఆదేశాలతో ప్రత్యేక బృందాలుగా గాలింపు చర్యలు చేపడుతుండగా శనివారం రాత్రి కాటారం మండల పరిధిలోని చింతకాని గ్రామ శివారులో ఐదుగురు వ్యక్తులు, ఇద్దరు మగ, ముగ్గురు మహిళలు, కాటారం నుండి మేడారం వైపు వెళ్తు అనుమానస్పదంగా కనిపించడంతో వారిని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా, సూపర్ మార్కెట్ యాజమా నీతో పాటు, ఓ వ్యక్తి పై భౌతిక దాడి చేసి దారి దోపిడి చేసింది తామేనని నిందితులు ఒప్పుకున్నారు. ఈ నేరాలు చేసిన వారిలో ప్రకాశం జిల్లాకు చెందిన రాజు సోలంకి , నాగపూర్ కు చెందిన పుణ్య బాల బాలచంద్ రాథోడ్, మీనా పుణ్య రాథోడ్, మహారాష్ట్ర కారేగావ్ కు చెం దిన శాంతి విజయ సోలంకి, స్వప్న ఈశ్వర్ సోలంకి ఉన్నట్లు ఉన్నట్లు పోలీసు లు గుర్తించి, అరెస్టు చేసి, నిందితుల నుంచి రూ. 3 లక్షల 48 వేల నగదు, 6 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును ఛేదించిన కాటారం సిఐ ఈవూరీ నాగార్జున రావు, ఎస్సై ఆకుల శ్రీనివాస్, ఎస్సై జక్కుల మహేష్, హెడ్ కానిస్టేబుల్ ప్రవీణ్, కానిస్టేబుల్ లు రాజు, నాగరాజు, రామారావు జంపన్న, ఐటీ కోర్ వేణులను జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ అభినందించారనీ, డిఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లా డుతూ కాటారం సబ్ డివిజన్ ప్రజలు ఎవరూ దొంగల, మోసగాళ్ల బారిన పడవద్దని, ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. అలాగే ఎలా ంటి సమస్యలు ఉన్న పోలీసుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ తిరుపతి, కానిస్టేబుల్లు హరీ కుమార్ , గణేష్, లక్ష్మీ రాజ్, హరీష్, జగన్, శిరీష, జ్యోతి, స్వాతి హెూం గార్డు తిరుపతి పాల్గొన్నారు.

## గ్రాండ్ గా ఎమ్మెల్యే గండ్ర బర్త్ డే వేడుకలు

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఆదివారం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు బర్త్ డే వేడుకలను కాంగ్రెస్ పార్టీ లీడర్లు ఘనంగా జరుపుకున్నారు. భూపాలపల్లి వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ వేడుకలకు అభిమానులు, కాంగ్రెస్ పార్టీ లీడర్లు పాల్గొని ఎమ్మెల్యేకు బర్త్ డే విషెస్ చెబుతూ, కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. తమ ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరిస్తూ, ఆయన సేవలను కొనియాడుతూ కాంగ్రెస్ లీడర్లు సంబురాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ లీడర్లు పిప్పాల రాజేందర్, శ్రీనివాస్, మహేష్ రెడ్డి, సంజన, స్వామి, పైడిపల్లి రమేష్, క్యాతరాజు సాంబమూర్తి, పానుగంటి శీను, మహిళా లీడర్లు మాలతి, పద్మ, యూత్ లీడర్లు సురేష్, ప్రకాష్ పాల్గొన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ రూ.2 లక్షల 6వేల చెక్కుల పంపిణీ

**చెన్నారావుపేట, నవంబర్ 9 (జనంసాక్షి):** బాధిత కుటుంబాలకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ రూ. 2 లక్షల 6 వేల చెక్కులను అమృతండా గ్రామ అధ్యక్షులు బోడ నరసింహ పంపిణీ చేశారు. మండలంలోని అమృతండ గ్రామంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి సహకారంతో బోడ కిషన్ కు 1 లక్ష 60 వేలు, భూక్య రెడ్డుకు రూ. 46వేలు మంజూరు కాక ఆ చెక్కులను ఆదివారం బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ బానోత్ వెంకన్న, మాజీ వార్డ్ సభ్యులు బోడ దన్ సింగ్, సహాయ కార్యదర్శి భూక్య బాలు, బోడ ప్రవీణ్, వీరా సింగ్, బోడ పంతులు, బోడ వెంకన్న, భూక్య తారా సింగ్, బోడ భీమ్లా, పాల్గొన్నారు.



# పేద ప్రజల ఆత్మ గౌరవాన్ని పెంచింది సిపిఐ (ఎంఎల్ ) న్యూ డెమోక్రసీ



**నల్లబెల్లి, నవంబర్ 09 (జనంసాక్షి):**పేద ప్రజల ఆత్మ గౌరవాన్ని పెంచింది సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ అని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి ఎలకంటి రాజేందర్, పి డి ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు అన్నారు. మండలంలోని మేడపల్లి గ్రామంలో కామ్రేడ్ దుస్స చేరాలు స్మారక సభను పి డి ఎస్ యు ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు గుర్రం అజయ్ అధ్యక్షతన ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహం నుండి అమరవీరుల స్తూపాల వరకు ర్యాలీ చేశారు. అమరవీరుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించి మౌనం పాటించారు. ఈ సందర్భంగా నాగరాజు, రాజేందర్ మాట్లాడుతూ భూమికోసం, బుక్తి కోసం, పేద ప్రజల విముక్తి కోసం సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ ఆవిర్భ వించిందన్నారు. దున్నేవాడిదే భూమి కావాలనే నినాదంతో నిరంతరం పోరాటాలను కొనసాగిస్తూ లక్షల ఎకరాల భూమిని పేద ప్రజలకు పంచిపెట్టిందని తెలిపారు. భూమిని దున్నుకుంటూ పేద ప్రజలు అత్త గౌరవంతో బతుకుతున్నారని వివరించారు. నేటి పాలకులు మాత్రం దేశ సంపదను దళారులుగా మారిన బహుళ జాతి కంపెనీలకు కట్టబెడుతూ వారిని సంపన్నులుగా మారే విధంగా చేస్తున్నారని విమర్శించారు. దేశంలో పేదవాడు ఇంకా పేదవాడిగానే మిగులుతున్నాడని, ఆదాని, అంబానీ లాంటి వాళ్లు దేశాన్ని ఏలుతున్నారని ఆరోపించారు. పేద ప్రజల కోసం పోరాటాలు చేసి ప్రాణాలు త్యాగం చేసిన అమరుల ఆశయా సాధన కోసం పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గ్రామ కార్యదర్శి రవి, పి డి ఎస్ యు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్, ఎర్ర ఐలయ్య, మల్లయ్య, రమేష్, రాజు, శివయ్య, అరుణోదయ, ఇట్టబోయిన రవి పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు సన్న బియ్యం సంచుల పంపిణీ



**చెన్నారావుపేట, నవంబర్ 9(జనం సాక్షి):** లబ్ధిదారులకు సన్న బియ్యం సంచులను కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి వెంకట్ రెడ్డి పంపిణీ చేశారు. ఆదివారం మండలంలోని పాపయ్యపేట గ్రామంలోని రేషన్ షాపు ఆవరణలో కన్నబియ్యం సంచల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. లబ్ధిదారులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు ఉప్పరి కొమురయ్య, సొసైటీ డైరెక్టర్ మజ్జిగ రాంబాబు, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ అమిరుద్దీన్, గ్రామ ఉపాధ్యక్షులు అబ్బదాసి సదాకర్, గ్రామ ప్రధాన కార్యదర్శి అన్నబోయిన అనిల్, యూత్ అధ్యక్షులు మేడి సాయి, సీనియర్ నాయకులు కోరె అశోక్, మాజీ వార్డు సభ్యులు మేడి సంతోష్, ఎస్సీ కాలనీ పెద్దమనిషి అబ్బదాసి యాకయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కన్నం కుమార్, అన్న కొమురయ్య, కంచ అశోక్, యూత్ నాయకులు వినోద్,గుండె మదార్, యూత్ నాయ కులు జన్ను శ్రీకాంత్, పెద్ద కంచ అశోక్, మండల వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

## అవినీతి రహిత సమాజ నిర్మాణమే గండ్ర సత్తెన్న లక్ష్యం

**శాయంపేట, నవంబర్ 9 ( జనం సాక్షి)**అవినీతి లేని నియోజకవర్గంగా భూపాలపల్లిని తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పని చేస్తున్నారని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే జన్మది నం సందర్భంగా మండల కమిటీ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ క్రమంలో బాణసంచా కాలుస్తూ, కేక్ కట్ చేసి, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం బుచ్చిరెడ్డి మండల ప్రజల తరుపున ఎమ్మెల్యే కి శుభాకాంక్షలు తెలిపి, మాట్లాడుతూ... పదవి ఉన్న లేకున్నా భూపాలపల్లి నియోజకవర్గ ప్రజల కష్టసుఖాలలో పాలు పంచుకుంటూ ప్రజా సమస్యలపై అనేక పోరాటాలు చేసి,రెండు పర్యాయాలు ఓటమి చెందినా మొక్కవోని ధైర్యంతో పోరాడి మూడోసారి అధికారంలోకి వచ్చి, విద్య, వైద్యం ప్రధాన ఎజెండా గా పనిచేస్తూ భూపాలపల్లి ని అభివృద్ధి చేస్తున్నారన్నారు అన్నారు. ప్రజాసేవే వ్యాపారం గా ఎంచుకుని భూపాపల్లి ప్రజల సంక్షేమ కోసం పాటుపడుతున్న ఎమ్మెల్యే సత్యనారాయణ రావు రాబోయే రోజుల్లో ప్రజా ఆశీర్వాద బలంతో నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో తుల తూగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు కుమారస్వామితదితరులు పాల్గొన్నారు.





## రోడ్డును కమ్మేసిన ముళ్ళ కంపలు

### ప్రమాదాలు జరిగితే గాని పట్టించుకోరా

**నెక్కొండ, అక్టోబర్ 9 (జనం సాక్షి):** నెక్కొండ మండల కేంద్రంలోని మండలం నలుమూలల ప్రధాన రహదారులు మొత్తం ముళ్ళ కంపలతో ప్రయాణించే వాహనదారులకు ఇబ్బందికరంగా ఆందోళన చెంచుచున్నారు, గూడూరు -నెక్కొండ ప్రధాన రహదారిపై ముళ్ళ కంపలు రోడ్డుకు ఇరువైపులా భారీగా పెరిగిపోతున్నాయని, మూల మలుపుల మీద ఎదురుగా వచ్చే వాహనాలు కనబడటం లేదని పిచ్చి మొక్కలు బాగా పెరిగిపోయినాయి, ఆర్ అండ్ బి అధికారులు పట్టించుకోవడంలేదని రోడ్డు ప్రమాదాలు జరిగితే ఎవరూ బాధ్యులని రోడ్డు ప్రమాదాలు జరగక ముందే ముళ్ళ చెట్లను రోడ్డు ఇరువైపులా తొలగిస్తే ఎవరికీ హాని జరగడం ఉం టుందని కోరుతున్నారు. ప్రజలు ప్రమాదాలు జరగకుండా చూడాలని కోరుతున్నారు.

## 32వ డివిజన్లో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసిన పల్లం హరీష్



**వరంగల్ ఈస్ట్, నవంబర్ 09 (జనం సాక్షి)**వరంగల్ తూర్పు నియోజకవర్గం 32వ డివిజన్లో ఆకారపు వీరలక్ష్మి ప్రభుత్వ పాఠశాలలో స్థానిక డివిజన్లో పేద ప్రజలకు ఉచిత వైద్య అందించడమే లక్ష్యంగా స్థానిక డివిజన్ పల్లం హరీష్ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్య అతిథిగా స్థానిక కార్పొరేటర్ పల్లం పద్మ రవి పాల్గొని ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పల్లం హరీష్ మాట్లాడుతూ డివిజన్ కి చెందిన పేద ప్రజలు ఆరోగ్యంగా ఉండడమే లక్ష్యంగా అమ్మ నాన్న ఆశయాలను ముందుకు తీసుకువెళ్తూ రాబోయే రోజులలో డివిజన్లో ఉచిత వైద్య శిబిరాలు మరియు అనేక సేవా కార్యక్రమాలు చేస్తానని అన్నారు. ఈరోజు ఏర్పాటుచేసిన వైద్య శిబిరంలో అనుభవాగ్నియులైన వైద్యుల ద్వారా చిన్నపిల్లల నుండి ముసలి వారి వరకు మహిళలకు అన్ని రకాల వైద్య సేవలు అందించడం జరిగింది అని అన్నారు ఈ కార్యక్రమంలో పల్లం హరీష్ తో స్థానిక కార్పొరేటర్ పల్లం పద్మ రవి , మేరిపల్లి వినయ్, బుదరపు హరికృష్ణ, బైరి ప్రతాప్, గౌడ సందీప్, శ్రీను, సమ్మయ్య యాదవ్, డివిజన్ ముఖ్య నాయకులు స్థానిక డివిజన్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కళాకారులకు ఉచిత కంటి వైద్య శిబిరం



**బచ్చన్నపేట నవంబర్ 9 ( జనం సాక్షి):** బచ్చన్నపేట మండల కేంద్రంలోని పద్మశాలి భవన్లో ఆదివారం యునైటెడ్ వే హైదరాబాద్, పెర్నోడ్ రికార్డ్ ఇండియా ఫౌండేషన్ మరియు ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ సంయుక్త ఆధ్వర్యం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య పరీక్షలలో 200 మంది చేనేత కళాకారులు వారి కుటుంబ సభ్యులు కంటి పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం వైద్యులు మాట్లాడుతూ పరీక్షల అనంతరం కంటి చూపు సమస్య ఉన్నవారికి త్వరలో ఉచితంగా కళ్ళ అద్దాలు ఇవ్వనున్నట్టు తెలిపారు. అవసరమైతే కంటి ఆపరేషన్ కూడా ఉచితంగా చేస్తామని తెలిపారు . ఈ వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా పద్మశ్రీ అవార్డు గ్రహీత చింతకింది మల్లేశం హాజరయ్యారు. చేనేత కార్మికుల కోసం ఇలాంటి ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం పట్ల ఆయన నిర్వాహకులను అభినందించారు.ఈ కార్యక్రమంలో యునైటెడ్ వే హైదరాబాద్ బృందం నుండి సీనియర్ మేనేజర్ మెరుగు భరత్, శివ పార్వతి, దిలీప్ కుమార్ పాల్గొన్నారు. బచ్చన్నపేట పద్మశాలి సంఘం నాయకులు మచ్చ నరేందర్, గుర్రపు బాలరాజ్, వేముల బాలరాజ్, బేతి కృష్ణ మూర్తి, ఎేముల మురళి, మంగళపల్లి కృష్ణ మూర్తి, రాపెల్లి వెంకటేశ్వర్లు, ఘనపురం ఆనంధఘనపురం నగేష్ తదితరులు హాజరై, శిబిరం విజయవంతం కావడానికి పూర్తి సహకారం అందించారు

## కోటగుళ్ళను సందర్శించిన ట్రైనింగ్ ఆఫీసర్స్



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం కోటగుళ్ళను ఆదివారం సివిల్ సర్వీసెస్ ట్రైనింగ్ ఆఫీసర్స్ సందర్శించారు. జిల్లా పర్యటనలో భాగంగా సివిల్ సర్వీసెస్ ట్రైనింగ్ ఆఫీసర్స్ బృందం అనురాగ్ రంజన్, వటాస్ రాజ్, కృష్ణ ఝా, విపశయన తన్వర్,కృష్ణ సి, విశేష్ సింగ్, తుషార్ సింగ్, ఆదిత్య సింగ్, మయాంక్ ఖండేల్వాల్, మణిమాల ఎన్, విశాల్ సింగ్, పవార్ అక్షయ్ విలాస్,రితికా రాత్ సహా మొత్తం 12 మంది బృందం కోటగుళ్లను సందర్శించారు. కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు పూర్ణకుంభంతో వారికి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో సాంప్రదాయబద్ధంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు నాగరాజు శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు, తీర్థప్రసాదాలు అందజేశారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ విశిష్టతను తాళ్లపల్లి యాదగిరి గౌడ్ వివరించారు. ఆలయ చరిత్రను తెలుసుకొన్న అధికారుల బృందం హర్షం వ్యక్తం చేశారు. అనంతరంసివిల్ సర్వీసెస్ ట్రైనింగ్ ఆఫీసర్స్ మాట్లాడుతూ కోటగుళ్లను సందర్శించడం చాలా ఆనందంగా ఉందని, ఇక్కడి ఆలయాలు తమను ఎంతో ఆకట్టుకున్నాయని తెలిపారు. రాతి కట్టడాలు ఎంతో అద్భుతంగా ఉన్నాయన్నారు. సుమారు గంటపాటు ఆలయ ప్రాంగణంలోనే గడిపి ఫోటోలు, వీడియోలు తీసుకున్నారు. వారి వెంట గణపురం ఎస్ఐ రేఖ అశోక్, మహా ముత్తారం డీటీ సందీప్, గణపురం ఆర్ఐ చెక్క దేవేందర్, గుడాల తిరుపతి రెవిన్యూ సిబ్బంది ఉన్నారు.

## లైన్స్ క్లబ్ ఆఫ్ వారియర్ ఆధ్వర్యంలో విద్యార్థినికి సైకిల్ పంపిణీ



**నిర్మల్ రూరల్,నవంబర్9(జనం సాక్షి)**లైన్స్ క్లబ్ ఆఫ్ వారియర్ ఆధ్వర్యంలో ఆదివారం విద్యార్థినికి సైకిల్ ను అందజేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థినికి సైకిల్ ని అందజేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా అధ్యక్షులు సుమిత్ జునేజ మాట్లాడుతూ లైన్స్ క్లబ్ ఆఫ్ వారియర్ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ఆఫ్ వారియర్ ప్రధాన కార్యదర్శి సంతోష్, కోశాధికారి నాగరాజ్, విజ య భాస్కర్, వెంకటస్వామి,అహ్మద్ కుమార్,సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు

# టిప్పర్ ఢీకొని వ్యక్తి మృతి



**భీమదేవరపల్లి, నవంబర్ 09 (జనం సాక్షి)** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్క నూర్ సమీపంలో ఆదివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు.మంగళపల్లి గ్రామానికి చెందిన బసిరెడ్డి శ్రీనివాస్ (46) వృత్తిరీత్యా లారీ డ్రైవర్.ఆదివారం ఉదయం తన మనవలు రిషి, రక్షితలను ద్విచక్రవాహనంపై తీసుకుని మంగళపల్లి నుంచి ముల్కనూర్ వైపు వెళ్తుండగా ఈ దుర్ఘటన చోటుచేసుకుంది.ఉదయం సుమారు 9.30 నుండి 10.00 గంటల మధ్య ఎల్కతుర్తి నుంచి హుస్నాబాద్ వైపు వేగంగా వస్తున్న ఒక టిప్పర్ లారీ, శ్రీనివాస్ బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో శ్రీనివాస్ తలకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మనవలు స్వల్ప గాయాలతో బయటపడ్డారు.స్థానికుల వివరాల ప్రకారం,ఈ రహదారిపై టిప్పర్లు అధిక వేగంతో నిత్యం దూసుకెళ్తుండటంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, ఇప్పటివరకు అధికారులు చర్యలు తీసుకోకపోవడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.మృతుని కుటుంబ సభ్యులు,గ్రామస్థులు రోడ్డుపై బైఠాయించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని టిప్పర్ డ్రైవర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.సమాచారం అందుకున్న కాజీపేట ఏసీపీ ప్రశాంత్‌రెడ్డి, ఎల్కతుర్తి సీఐ పులి రమేష్, ఎస్ఐ ప్రవీణ్‌కుమార్, ముల్కనూర్ ఎస్సై రాజు, దివ్య సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకున్నారు. మృతుడు శ్రీనివాస్‌కు భార్య స్వరూప,ఒక కుమారుడు,ఒక కుమార్తె ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

## రవాణా రంగం కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి

## సిఐటియు జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ డిమాండ్




**ఏటూరు నాగారం,నవంబర్ 09(జనంసాక్షి).**ప్రైవేట్ ట్రాన్స్‌పోర్ట్ కార్మికులైన ఆటో, టాటా మ్యాజిక్, గూడ్స్, లారీ, కారు తదితర వాహనాల డ్రైవర్ల అందరికీ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ డిమాండ్ చేశారు. ఏటూరు నాగారం మండల కేంద్రంలో కొప్పుల రఘుపతి అధ్యక్షతన జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిఐటియు జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ హాజరై మాట్లాడుతూ రోడ్డు భద్రత పేరుతో మోటారు వాహనాల చట్టం 1988 సవరణలు తీసుకొచ్చి జరిమాణాలు విపరీతంగా పెంచారని అదేవిధంగా చిన్న పొరపాట్లకి శిక్ష కాలం కూడా పెంచినారని వీటిని కేంద్ర ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఏ విధంగా ప్రతి ఆటో, టాటా మ్యాజిక్, కారు, టాటా ట్రాలీ అడ్డాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రమాద బీమా సౌకర్యం, ఈఎస్ఐ సౌకర్యం కార్మికులందరికీ కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా అడవిలో పెట్టిన టోల్గేట్ చార్జీల నుండి స్థానిక వాహనాలకు మినహాయింపు నివ్వాలని అన్నారు. ఉపాధి కోసం డ్రైవింగ్ చేసుకుని బ్రతుకుతున్న రవాణా రంగ కార్మికులపై చీటికిమాటికి జరిమానాలు ఫైన్లు విధించడం తగదని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎండి దావూద్, జహీర్ అహ్మద్, రామ్మూర్తి, జలంధర్ రెడ్డి, ఓం ప్రకాష్, గోపి, అష్రఫ్, రంజిత్, కిష్టయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

## భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న సినీ హీరో రాజ్ తరుణ్

**వరంగల్ ఈస్ట్, నవంబర్ 09 (జనం సాక్షి**తెలంగాణ ప్రసిద్ధి పుణ్యక్షేత్రం శ్రీ భద్రకాళి దేవాలయానికి ఆదివారం సినీ హీరో రాజ్ తరుణ్ వచ్చారు. ఈ సందర్భంగా ఆయన భద్రకాళి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్ తరుణ్ మాట్లాడుతూ కాకతీయుల ఆరాధ్య దైవమైన చారిత్రక శ్రీ భద్రకాళి దేవాలయాన్ని దర్శించుకుని పూజలు నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని అమ్మవారి ఆశీస్సులు అందరి మీద ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆశీర్వచనాలు అందించారు. కార్యక్రమంలోఆలయ సూపర్డెంట్ మరియు ట్రస్ట్ బోర్డ్ డైరెక్టర్ ఓరుగంటి పూర్ణ, తోనుపునూరి వీరన్నతదితరులు పాల్గొన్నారు.



# వందేళ్ళు ప్రజల కోసమే సిపిఐ

### ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు ఉధృతం

### షేక్ బాషిమియా

### సిపిఐ వరంగల్ జిల్లా కార్యదర్శి,




**నెక్కొండ, అక్టోబర్ 9 (జనం సాక్షి) :** నెక్కొండ మండల కేంద్రంలోని భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో సిపిఐ100 సంవత్సరాల చరిత్రలో దేశంలోని పాలకవర్గాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై నిత్యం పోరాడేది పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) అని, దేశంలో పాలకవర్గాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజాస్వామిక ఉద్యమాలను తీవ్రతరం చేస్తామని సిపిఐ వరంగల్ జిల్లా కార్యదర్శి షేక్ బాషిమియా అన్నారు. నేడు నెక్కొండ మండల కేంద్ర మండల కేంద్రంలో సిపిఐ నెక్కొండ మండల సమితి సమావేశం మెర్గు మల్లయ్య అధ్యక్షతన జరగగా ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఐ వరంగల్ జిల్లా కార్యదర్శి షేక్ బాషిమియా హాజరై మాట్లాడుతూ భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని 1925 డిసెంబర్ 26న ఆవిర్భవించి నాటి నుండి నేటి వరకు పోరాడిన చరిత్ర సిపిఐదే అని, భారత దేశ గడ్డపై 100 సంవత్సరాల ప్రస్థానంలో అనేక పోరాటాలు, ఉద్యమాలు నిర్మించినటువంటి పార్టీ సీపీఐ అని, స్వాతంత్ర్యం అనంతరం అంతరాలు లేని సమాజం కోసం, భూ సంస్కరణలు అమలు కోసం, పీడిత తాడిత ప్రజలకు అండగా వెట్టి చాకిరి విముక్తికై, బానిసత్వానికి భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా, తెలంగాణ సాయుధ పోరాటం నడిపి రజాకార్లను తరిమికొట్టిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీదని, దున్నేవానికే భూమి నినాదంతో దొరల గడిలను బద్దలు కొట్టి, పేదవాడికి భూములు పంచిన ఘనమైన చరిత్ర సిపిఐ అన్నారు. అధికారం లేకున్నా పేద ప్రజల పక్షాన నిలబడి వారికోసం, వారి హక్కుల కోసం నిరంతరం కృషి చేస్తున్నదని కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అని ఆన్నారు. డిసెంబర్ 26న ఖమ్మం వేదికగా జరిగే సిపిఐ శత వసంతాల ఉత్సవాల ముగింపు సభ ఓ చారిత్రాత్మక ఘట్టంగా మిగిలిపోతుందని అన్నారు. సిపిఐ వందేళ్ళ ముగింపు ఉత్సవాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మోడీ ప్రభుత్వం విభజన రాజకీయాలు చేస్తూ దేశాన్ని విడగొట్టే ప్రయత్నం చేస్తున్నదని, ప్రజా వ్యతిరేక చట్టాలు, కార్మిక వ్యతిరేక చట్టాలు, ముస్లిం మైనార్టీ వ్యతిరేక చట్టాలను తీసుకొస్తూ ముస్లింల పైన, రైతుల పైన, దళితులపైన దాడులు కొనసాగిస్తున్నారని, ఇలాంటి పరిణామాలను ప్రజాస్వామిక వాదులు తిప్పికొట్టాలన్నారు. నేడు దేశంలో సంపదంత సంపన్నుల చెంతకే చేరుతూ డబ్బున్న వాడు మరింత ఉన్నవాడుగా ఎదుగుతూ, లేనివాడు రోజురోజుకు మరింత పేదవాడిగా పేదరికంలో మగ్గుతున్నటువంటి ఈ దశలో సమాజంలో మనుషులంతా సమానంగా ఉండాలని అందుకోసమే ప్రతి ఉద్యమంలో సిపిఐ ఎర్రజెండా పాల్గొంటుందని వారు తెలిపారు. అదే విధంగానెక్కొండ మండలంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం రానున్న రోజుల్లో ఉద్యమాలు ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నెక్కొండ మండల కార్యదర్శి కందిక చెన్నకేశవులు జిల్లా సమితి సభ్యులు ఓర్సు రాజు సిపిఐ మండల సమితి సభ్యులు మెర్గు మల్లయ్య సింగం వెటలక్ష్మి రాజేష్ సాంబయ్య రఫీ యాకయ్య బుజ్జి నాగేష్ శ్రీనివాస్ రజిత శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## శాయంపేట మండలం ను నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలి

## బహుజన సంక్షేమ సంఘం డిమాండ్



**శాయంపేట, నవంబర్ 9 (జనం సాక్షి)**శాయంపేట మండలం పత్తిపాక గ్రామంలో బహుజన సంక్షేమ సంఘం బిఎస్ఎస్ ఆధ్వర్యంలో శాయంపేట మండలాన్ని నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలని పత్తిపాక సెంటర్లో నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా బహుజన సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మొగ్గం సుమన్ మాట్లాడుతూ శాయంపేట మండలాన్ని నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలని అన్నారు. 2026 సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం కొత్త నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ చేసి కొత్త నియోజకవర్గాలను ఏర్పాటు చేస్తామని పలుమార్లు ప్రకటనల ద్వారా తెలియజేశారని, శాయంపేట మండలాన్ని కూడా నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలని తెలిపారు. శాయంపేట మండలం 30 సంవత్సరాలు నియోజకవర్గంగా కొనసాగిందని ఎంతోమంది వివిధ పార్టీల రాజకీయ నాయకులు ఎమ్మెల్యేలు గా కొనసాగారని తెలిపారు. అభివృద్ధికి చేరువవుతున్న తరుణంలో 2009 సంవత్సరంలో డీలిమిటేషన్ లో భాగంగా శాయంపేట మండలాన్ని నియోజకవర్గంగా తీసివేసి కొత్త నియోజకవర్గ%శీ% గా భూపాలపల్లి మండలం ను చేసి శాయంపేట మండలాన్ని ఆ నియోజకవర్గంలో కలిపారని వాపోయారు. శాయంపేట మండలం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని ఈ మండలాన్ని ఏ రాజకీయ నాయకుడు పట్టించుకోవడంలేదని, స్వార్థపూరిత రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. శాయంపేట మండలం అభివృద్ధి చెందాలంటే నియోజకవర్గంగా ఏర్పాటు చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వం పైన ఉందని, నియోజకవర్గంగా ఏర్పాటు చేయుటకు వివిధ రాజకీయ పార్టీల నాయకులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బహుజన సంక్షేమ సంఘం హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు మారపల్లి విజయ్ కుమార్, అంబేద్కర్ విద్యార్థి సమాఖ్య ఏ బి ఎస్ ఎఫ్ జిల్లా నాయకులు రజనీకాంత్, పత్తిపాక గ్రామ ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ డ్రైవింగ్‌పై ప్రత్యేక తనిఖీలు

### .జిల్లా ఎస్పీ. జానకి షర్మిల



**నిర్మల్ బ్యూరో, నవంబర్09,( జనంసాక్షి)** జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఆదేశాల మేరకు నిర్మల్ జిల్లా వ్యాప్తంగా మైనర్ డ్రైవింగ్‌పై పోలీసులు ప్రధాన కూడళ్లలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు,. ఈ తనిఖీల్లో మొత్తం 46 వాహనాలు సీజ్ చేయగా, మైనర్లు మరియు వారి తల్లిదండ్రులు కలిపి 70 మందికి కౌన్సిలింగ్ ఇచ్చారు.మోటారు వాహన చట్టం ప్రకారం మైనర్లు వాహనాలు నడిపితే తల్లిదండ్రులదే బాధ్యత అని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. పిల్లలకు వాహనాలు ఇవ్వ కూడదని తల్లిదండ్రులకు సూచించా రు. ఈ తనిఖీల్లో జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్‌స్టేషన్ల ఏస్ఐ ,సిబ్బంది, పాల్గొన్నారు.

## గ్రామైఖ్య సంఘ సమావేశం

**బెల్లంపల్లి, నవంబర్ 9, (జనంసాక్షి )**బెల్లంపల్లి మండలం మారుతీ గ్రామైఖ్య సంఘం ప్రత్యేక సమావేశం ఆదివారం నిర్వహించారు ఎం ఈసమావేశానికి రాష్ట్ర సీఆర్పిలు హాజరై గ్రామైఖ్య సంఘం పనితీరును సమీక్షించారు. అప్పు, పొదుపు ఖాతాల నిర్వహణను పరిశీలించారు. ఈసమావేశంలో ఏపీఎం విజయలక్ష్మి, సీసీలు రామకృష్ణ, ప్రసాద్, సుందరేష్, వీవోఏ అశోక్, ఈసీ సభ్యులు పాల్గొన్నారు.



# బలహీన వర్గాలకు అండగా నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ పనిచేస్తుంది



## న్యాయవాది శ్రీనివాస్

**వరంగల్ ఈస్ట్, నవంబర్ 09 (జనం సాక్షి)**న్యాయ సేవాధికార సంస్థ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వరంగల్ జిల్లా న్యాయసేవాధికార సంస్థ, వరంగల్- కార్యదర్శి యం.సాయి కుమార్ ఆదేశాలను అనుసరించి న్యాయ సేవాధికార సంస్థ ప్రతినిధి పి.శ్రీనివాసరావు మహాత్మ జ్యోతిభా పూలే రెసిడెన్షియల్ స్కూ ల్, మామునూరు లో న్యాయ సేవ దినోత్సవం ఘనంగా జరుపు కున్నారు. ఈ కార్యక్రమానికి మామునూర్ సబ్ ఇన్స్పెక్టర్ టి.శ్రీకాంత్ ప్రిన్సిపాల్, సిబ్బంది స్వరూప, రజిత రేణుక హాజర య్యారు.ఈ సందర్భంగా న్యాయవాది శ్రీని వాస్ మాట్లాడుతూ "నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సమాజం లోని బలహీన వర్గాలకు ఉచిత న్యాయ సేవలను అందించడానికి, చట్టాలు, న్యాయ సంబంధిత విషయాలపై అవగాహన కల్పించేందుకు వివాదాలను సామరస్యంగా పరిష్కరించు కోవడానికి లోక్ అదాలత్ లనునిర్వహిస్తాయని తెలిపారు. విద్యార్థులు ప్రాథమిక హక్కులు-విధులు గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ చట్టాల గురించి వివరించి, న్యాయ సేవాధికార సంస్థ విధులు, ముఖ్య ఉద్దేశాలు, లక్ష్యాలను గురించి తెలిపారు. ప్రజలకు న్యాయ సేవలు సులభంగా అందించేందుకు, చట్టాలపై అవగాహన కల్పించాలన్న లక్ష్యంతో న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. న్యాయ సేవా సంస్థల స్కీముల గురించి ప్రజలకు అవగాహన కల్పించి, వారికి లబ్ది కలిగేలా న్యాయ సేవాధికార సంస్థలు కృషి చేస్తున్నాయన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి, విద్యార్థుల సమక్షంలో కేక్ ని కట్ చేపించారు.

# కల్లుగీత కార్మికుల హక్కుల కోసం మొకుముత్తాదులతో ఉద్యమిస్తాం




**ములుగు,నవంబర్09(జనం సాక్షి):**ములుగు జిల్లా లోని మొత్తం 45 సొసైటీ లను కలుపుకొని ములుగు జిల్లా లో రెండోవ బహిరంగ సభ ను ఏర్పాటు చేయడం జరిగింది.ఇందులో ములుగు జిల్లా లో గౌడ సంఘం ఏకగ్రీవ ఎన్నుకున్న నూతన జిల్లా కమిటీ గౌరవ అధ్యక్షులుగా పులి నర్సయ్య గౌడ్,అధ్యక్షులు గా గుండెబోయిన రవిగౌడ్,కార్యదర్శి గా బుర్ర శ్రీనివాస్ గౌడ్ తో పాటు జిల్లా ఉపాధ్యక్షులు గా రంగు సత్యనారాయణ గౌడ్,పులి రమేష్ గౌడ్,గాజుల ఈశ్వర్ గౌడ్,సహాయ కార్యదర్శి లుగా చిక్క అశోక్ గౌడ్, రుద్ర బోయిన మల్లేష్ గౌడ్, ఉయ్యాల మధుకర్ గౌడ్,మామిండ్ల సంపత్ గౌడ్,కమిటీ సభ్యులు గా మునిగాల సురేష్ గౌడ్, తాటి లచ్చులు గౌడ్,గడ్డం రాజ మొగిలి గౌడ్,మూల రత్నాకర్ గౌడ్,బొమ్మగాని గనేష్ గౌడ్,నక్క యాకయ్య గౌడ్,మొత్తం 16మంది తో జిల్లా కమిటీ వేయడం జరిగింది.ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు పులి నర్సయ్య గౌడ్,అధ్యక్షులు గుండెబోయిన రవిగౌడ్,కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ లు మాట్లాడుతు కల్లు గీత కార్మికుల హక్కుల కోసం ఉద్యమిస్తామని అన్నారు.ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలు కోసం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తామని వారు అన్నారు.గౌడ సంఘం సభ్యులు మాట్లాడుతూ అధ్యక్షులు గా ఎన్నికైన గుండెబోయిన రవిగౌడ్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం గౌరవ అధ్యక్షులు పులి నర్సయ్య గౌడ్,అధ్యక్షులు గుండెబోయిన రవిగౌడ్,కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ గురించి మాట్లాడుతూ 20 ఏండ్ల నుంచి కులం లో జరిగే ప్రతి కార్యక్రమం ను భుజాల మీద పెట్టుకొని తీసుకొని పోతున్నారు.అధ్యక్షులు గుండెబోయిన రవిగౌడ్ సంఘం కోసం ఎన్నో ఉద్యమాలు చేశారు.చెట్టు మీద నుంచి కింద పడ్డ వ్యక్తులకు ఆ ఇంటి అన్నలా,ఆ ఇంటి పెద్ద లా ముందు ఉండి ప్రభుత్వం నుంచి రావాల్సిన ఎక్స్‌గ్రేషన్ ను ఇప్పించడం లో ప్రధాన పాత్ర పోషించాడు.ప్రతి గౌడ అన్న ఇంటి సమస్య లో నేను ఉన్నాను అని ముందుకు వస్తాడు.గుండెబోయిన రవి గౌడ్ సేవలను గౌడ సంఘం సభ్యులుగా మేము మరువలేనివని కొనియాడారు.

## గణపురం రెడ్డి గుడిని సందర్శించిన శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనా చారి



**గణపురం, నవంబర్09( జనం సాక్షి):**గణపురం మండల కేంద్రంలో ప్రసిద్ధి గాంచిన కాకతీయ కళాక్షేత్రం శ్రీ నాగలింగేశ్వర ఆలయం రెడ్డి గుడి లో కార్తీకమాస ఉత్సవాల్లో భాగంగా ఆదివారం శివ పార్వతి కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. దానిలో భాగంగా ఆదివారం మాజీ స్పీకర్ మధుసూదనాచారి ఆలయాన్ని సందర్శించడం జరిగింది. ఆలయ అర్చకులు కొలనుపాక భద్రయ్య వారిని సాద రంగా ఆహ్వానించి ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. వారిని ఆలయ కమిటీ సభ్యులు కళ్యాణం నిత్య దాత మోటుల రవీందర్,సరిత దంపతులు వారిని శాలువతో పూలమాలలతో సత్కరించారు. మధుసూదనాచారి మాట్లాడుతూ కాకతీయ చరిత్ర కలిగిన రెడ్డి గుడిని మరింత అభివృద్ధి చేసే విధంగా తోడ్పడతానని అన్నారు. అదేవిధంగా కాకతీయ కలను భావితరాలకు అందించాలని మధుసూదన చారి అన్నారు.



# కిలా వరంగల్ కోటలో పర్యాటకుల సందడి

**వరంగల్ ఎంజీఎం, నవంబర్ 9(జనంసాక్షి):**చారిత్రక కిలా వరంగల్ కోటలో పర్యాటకులు ఆదివారం సందడి చేశారు. ఓరుగల్లు కోటను సందర్శించిన వివిధ దేశాల నుండి వచ్చిన విదేశీయులు వివిధ రాష్ట్రాల నుండి వచ్చినటువంటి అనేకమంది పర్యాటకులు ఓరుగల్లు కోటలోని చారిత్రక శిలా సంపదను వీక్షించారు. వారికి పర్యాటక శాఖ గైడ్ రవి యాదవ్ నాటి కాకతీయుల చరిత్రను వివరించుకుంటూ కళాఖండాలు చూపిం చడం అయినది. వారు తెచ్చుకున్న కెమెరాలో బంధిం చుకుంటూ కళాఖండాలు అద్భుతం అని కొనియా డారు. జర్మనీ చైనా దేశస్తులు. రాజమండ్రి వైజాగ్ నుండి కాకుండ ఇతర ప్రాంతాల నుండి వచ్చిన పర్యాటకులు సందడి చేసి ఎంతో అద్భుతమైన ఎంతో వైభవంకలిగినటువంటి కోటను చూసి ముగ్ధులయ్యారు.

## రహదారి నిర్మాణం చేపట్టాలని డీసీసీ అధ్యక్షులుకు వినతి

## ఏ ఎమ్ సి చైర్మన్ సోమ్ భీం రెడ్డి



**నిర్మల్ బ్యూరో, నవంబర్09(,జనంసాక్షి)** నిర్మల్ మండలంలోని మేడిపల్లి గ్రామం నుండి ఎల్లారెడ్డిపేట గ్రామం వరకు రహదారి నిర్మాణం చేపట్టాలని కోరుతూ ఆయా గ్రామాల మాజీ సర్పంచులు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ్ రెడ్డి నేతృత్వంలో డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావుకి నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ్ భీం రెడ్డి ఆధ్వర్యంలో ఆయా గ్రామాల ప్రజలు ఆదివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేడిపల్లి%-%ఎల్లారెడ్డిపేట గ్రామాల మధ్య రహదారి పరిస్థితి చాలా దయనీయంగా మారిందని విద్యార్థులు, రైతులు, రోగులు ప్రతిరోజూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రహదారి అభివృద్ధి జరిగితే రెండు గ్రామాల ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని వ్యవసాయ ఉత్పత్తుల రవాణా సులభమవుతుందని పేర్కొన్నారు. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే సంబంధిత అధికారులతో చర్చించి రహదారి పనులు ప్రారంభం అయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కుంట వేణుగోపాల్ ,గ్రామ ప్రజాప్రతినిధులు, యువత, మహిళ ప్రతినిధులు పాల్గొన్నారు.

# నవంబర్ 19న సింగరేణి భవన్ ముట్టడి

## హెచ్ఎంఎస్ జనరల్ సెక్రెటరీ రియాజ్ అహ్మద్




**శ్రీరాంపూర్(జనంసాక్షి):**సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని నవంబర్ 19న హెచ్ఎంఎస్ గౌరవ అధ్యక్షురాలు,జాగృతి అధ్యక్షురాలు కవిత ఆధ్వర్యంలో కార్యకర్తలతో కలిసి హైదరాబాదులోని సింగరేణి భవన్ ముట్టడి కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని హెచ్ఎంఎస్ జనరల్ సెక్రెటరీ రియాజ్ అహ్మద్ తెలిపారు. ఆదివారం శ్రీరాంపూర్ నస్పూర్ ప్రెస్ క్లబ్లో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు విఫలం చెందాయని ఆరోపించారు. డిసెంబర్ నెలతో గుర్తింపు,ప్రాతినిధ్య సంఘాల రెండు సంవత్సరాల కాలపరిమితి ముగుస్తుందని,సింగరేణి యాజమాన్యం డిసెంబర్ తర్వాత అన్ని యూనియన్లకు సమాన ప్రాతినిధ్యం కల్పించాలని పేర్కొన్నారు.వీఆర్ఎస్ స్కీం ని పునరుద్ధరించాలని,కారుణ్య నియామకాలు చేపట్టాలని,పెర్క్స్ పై ఇన్కమ్ టాక్స్ రద్దు,సింగరేణిలో ఖాళీలుగా ఉన్న అంతర్గత ఉద్యోగాలకు భర్తీ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సింగరేణి విభాగం అధ్యక్షుడు తిప్పారపు సారయ్య,ఏరియా వైస్ ప్రెసిడెంట్ అనిల్ రెడ్డి,అశోక్,లక్ష్మణ్,కమల్,సందీప్ గౌడ్, రాజేందర్, అనిల్,సాయి,సంపత్,శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కన్నెపెల్లి, తాండూర్ మండలాల్లో టీఆర్పీ ప్రజా చైతన్య యాత్ర

**బెల్లంపల్లి, నవంబర్ 9, (జనంసాక్షి)**బెల్లంపల్లి నియోజకవర్గం కన్నెపల్లి, తాండూర్ మండలాల్లో ఆదివారం టీఆర్పీ ప్రజా చైతన్య యాత్ర చేపట్టారు. కన్నెపల్లి మండలంలోని గ్రామాలను పర్యటించారు. ముందుగా నెన్నెల మండలంలోని కుశ్నపల్లి గ్రామంలో అతి పురాతనమైన శంకరుని గుడిని దర్శించారు. అనంతరం అదే గ్రామానికి చెందిన నీరటి అంజన్న తండ్రి మోహన్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి ధైర్యాన్ని నింపారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కన్నెపెల్లి మండలంలో పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బీసీ ఉద్యమానికి ఆకర్షితులైన తాండూర్ మండలానికి చెందిన విద్యావేత్త బుద్ధార్థి స్వామిని జిల్లా అధ్యక్షుడు మహేష్ వర్మ, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని స్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు లతీఫ్, పడాల శివతేజ, సాయి కుమార్, పులుగం రాజేందర్, చాపిడి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



## షైన్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఫ్రెషర్స్ డే వేడుకలు




**హనుమకొండ ప్రతినిధి నవంబర్ 9 (జనం సాక్షి) :** హనుమకొండ హంటర్ రోడ్డు డీ కన్వెన్షన్ హాల్ నందు ప్రముఖ షైన్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు రిథమ్2025 ఫెషర్స్ డే ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా షైన్ విద్యాసంస్థల చైర్మన్ మూల కుమార్ యాదవ్ డి ఐ ఈ ఓ ఆర్ జె డి వరంగల్ డైరెక్టర్లు మూగుల రమ. ఏ కవిత జక్కుల శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా షైన్ విద్యాసంస్థల చైర్మన్ కుమార్ యాదవ్ విద్యార్థులు నేటి ఆధునికత లో భాగంగా ఉపయోగిస్తున్న మొబైల్స్ ఫోన్స్ ఇంటర్నెట్ మరియు సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండాలని ప్రతి ఒక్కరూ చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని తెలియజేశారు.ఈ కార్యక్రమములో కళాశాలల ప్రిన్సిపాల్స్ మారబోయిన రాజు గౌడ్, పి. శ్రీనివాస్,. ప్రశాంత్, అధ్యాపక బృందం మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## కొమురం భీం 13వ, ఆవిర్భావ దినోత్సవం

### ఆట మండల అధ్యక్షులు ముయ్యబోయిన వెంకన్న



**గూడూరు,నవంబర్09(జనంసాక్షి):**ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం గూడూరు మండల కేంద్రంలో కొమురం భీం 13వ,ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల అధ్యక్షులు ముయ్యబోయిన వెంకన్న ఆధ్వర్యంలో కొమురం భీం విగ్రహానికి పూలమాలలు వేసి జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా అధ్యక్షులు పెనుక ప్రభాకర్ హాజరై మాట్లాడుతూ తక్షణమే ట్రైబల్ అడ్వైజర్ కమిటీ ఏర్పాటు చేసి,జీవో నెంబర్ 3ని పునరుద్ధరించి,ఐటీడీఏ స్పెషల్ డిఎస్సి ని ఏర్పాటు చేసి,ఆదివాసి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని,గిరిజన సంక్షేమ శాఖలో బదిలీలు,పదోన్నతులు,భాషా పండితులు వ్యాయామ ఉపాధ్యాయుల అప్రిడేషన్ సాధించాలని అన్నారు.నవంబర్ఈ 16న, ఆసిఫాబాద్ జిల్లా జోడిఘాట్ ప్రాంతంలో కొమురం భీం నేలకొరిగిన గడ్డమీద జరగబోయే రాష్ట్ర మహాసభకు ఆదివాసి ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మేడ వెంకన్న,రేగ సాంబయ్య,దారం వెంకటేశ్వర్లు,ఊకె లక్ష్మయ్య,ముయ్యబోయిన పృధ్వీరాజ్,సంఘం నాయకులు పాల్గొన్నారు.

## వీధి కుక్కల దాడిలో ఎనిమిది మందికి గాయాలు

### జనగాం ఏరియా ఆస్పత్రికి తరలింపు



**పాలకుర్తి, నవంబర్ 09(జనంసాక్షి)** వీధి కుక్కల దాడిలో ఎనమిది మందికి గాయాలైన సంఘటన మండల కేంద్రంలో ఆదివారం జరిగింది. బాదితులు తెలిపిన వివరాల ప్రకారం.... గ్రామంలో ఇంటి ముందు అడుకుంటున్న ముగ్గురు చిన్నారులు నాలి గౌతం ( 6), కమ్మగాని నిక్షిత్ (7), గాదెపాక కార్తికేయ (4), గాదెపాక అభి షిత్ (2) సాహిత్ (1) లపై వీది కుక్కలు దాడిచేసి తీవ్రంగా గాయపరిచాయి. అదే విధంగా గాదెపాక రవి, వంగాల ఎల్లమ్మ, పులిగిల్ల యాదమ్మలపై కూడా వీధి కుక్కలు దాడి చేయగా, తీవ్ర గాయాలయ్యాయి, వారందరిని చికిత్స నిమిత్తం జనగాం. ఏరియా ఆస్పత్రికి తరలించి వైద్యం అందిస్తున్నారు. కాగా గాయపడిన నాలి గౌతమ్ ను వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించి వైద్యం అందిస్తున్నారు. గ్రామంలో వీధి కుక్కలు దాడి చేస్తుండడంతో గ్రామస్తులు ఆందోళన చెం దుతున్నారు. వీధుల్లో కుక్కలు సంచరించకుండా చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని, సుప్రీం కోర్టు తీర్పును శిరసావహించాలని గ్రామస్తులు కోరుతున్నారు.



## బిఆర్ఎస్ అవినీతిపరులకు ఓట్లు వేస్తే రాష్ట్రం అధోగతి పాలవుతుంది



**ఆత్మకూర్,నవంబర్ 9 (జనం సాక్షి):** బి ఆర్ ఎస్ నేతల మాయమాటలు నమ్మి ఓట్లు వేస్తే రాష్ట్రం మళ్ళీ అధోగతి పాలవుతుందని పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్ అన్నారు.పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకుయూత్ కాంగ్రెస్ సభ్యులతో కలిసి గత వారం రోజుల నుండి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మంత్రివర్యులు సీతక్క,అజారుద్దీన్ తోపాటు ఎమ్మెల్యేలు కేఆర్ నాగరాజ్, కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి, రాష్ట్ర మైనార్టీ సెల్ నాయకుల తో కలిసి ఇంటింటి ముమ్మర ప్రచారం నిర్వహించారు. గత పది సంవత్సరాల క్రితం బిఆర్ఎస్ నేతల మాయమాటలు నమ్మి ఓట్లు వేసినందుకు రాష్ట్రాన్ని దోచుకుని ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా చేశారన్నారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి జరగాలంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోటే సాధ్యమవుతుందన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికతో బి ఆర్ఎస్ నేతలకు బుద్ధి వచ్చే విధంగా అఖండ మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ను గెలిపించాలని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుండి అనేక సంక్షేమ పథకాలను అర్హులైన నీరు పేదలకు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి కే దక్కుతుందన్నారు. గత పది సంవత్సరాల్లో కేవలం బి ఆర్ఎస్ నాయకులు కార్యకర్తలే ప్రభుత్వ పథకాలను మింగారని ఏ ఒక్క నిరుపేదకు సంక్షేమ పథకాలు అందలేదన్నారు.జూబ్లీహిల్స్ రాష్ట్రానికి ఆదర్శంగా అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కు ఓట్లు వేయాలని గెలిపించాలని పిలుపునిచ్చారు.ఈ ప్రచారములో యూత్ నాయకులు ఎం క్రాంతి, రామక్రిష్ణ,రేగుల రాజు, శీలం నరేష్, పాషా, రాజు తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలతో జీవితాలను నాశనం చేసుకోవద్దు:జిల్లా మేనేజర్ శ్రీనివాస్




**నిర్మల్ రూరల్,నవంబర్ 9(జనం సాక్షి)**మత్తు పదార్థాలతో జీవితాలను నాశనం చేసుకోవద్దని నషా ముక్త్ భారత్ అభియాన్ జిల్లా మేనేజర్ శ్రీనివాస్ తెలిపారు.బీసీ హాస్టల్లలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన"మిషన్ పరివర్తన్ నషా ముక్త్ భారత్ అభియాన్" కార్యక్రమంలో భాగంగా ఆదివారం లక్ష్మణ మండల కేంద్రంలోని బీసీ హాస్టల్ లో మత్తు పదార్థాలపై విద్యార్థులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.మాదక ద్రవ్యాల వినియోగంవలన కలిగే దుష్ప్రభావాలు, విద్యార్థుల భవిష్యత్తుపై వాటి ప్రభావాలను విద్యార్థులకు వివరించారు. మత్తు పదార్థాలు ఆరోగ్యాన్ని,కుటుంబాన్ని, సామాజిక సంబంధాలను తీవ్రంగా నాశనం చేస్తాయనీ,విద్యార్థులు ఆ మహమ్మారి నుంచి దూరంగా ఉండాలని సూచించారు.విద్యార్థులకు మత్తు పదార్థాల వలన కలిగే సంఘర్షణలు, నివారణ కోసం పడాల్సిన జాగ్రత్తలు,ప్రభుత్వ కార్యక్రమాలు, నిబంధనలను వివరించారు."నషా ముక్త్ భారత్ అభియాన్"ద్వారా యువతను,పిల్లలను ఈ మత్తు పదార్థాల హానికర ప్రభావాల నుంచి రక్షించేందుకు తెలంగాణ ప్రభుత్వం అవగాహన, కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు. మత్తు పదార్థాల నుండి దూరంగా ఉంటూ,ఆరోగ్యంగా ,భద్రంగా జీవించాలనే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు.ఈ కార్యక్రమం లో అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ సత్య నారాయణ రెడ్డి,హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ షేక్ ఇలియన్,సామాజిక కార్యకర్త పుట్టి అశోక్,విద్యార్థులు పాల్గొన్నారు

## శీతకాల కరాటే శిక్షణ శిభిరంను సద్వినియోగం చేసుకోవాలి



**స్టేషన్ ఘన్ పూర్, నవంబర్ 09 ( జనం సాక్షి ) :**డ్రంకెన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ షౌలింగ్ కుంగ్ ఫు ఆధ్వర్యంలో స్టేషన్ ఘన్పూర్, శివునిపల్లి గ్రామాలలో శీతాకాల కరాటే శిక్షణ శిభిరాలు ప్రారంభంఅవుతున్నా యని యువత, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవా లని సీనియర్ కరాటేమాస్టర్ పెసరు సారయ్య కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి రోజుల్లో విద్యార్థులకు విద్యతో పాటు మార్షల్ ఆర్ట్స్ కరాటే కూడా చాలా అవసరం అని అన్నారు. మహిళ లపైజరుగుతున్న అత్యాచారాలనుఎదుర్కొనేందుకు సెల్ఫ్ డిఫెన్స్ ఎంతో ఉపయోగ పండుతుందని, అలాగే ఆత్మ విశ్వాసం పెరుగుతుందన్నారు. క్రీడలు, మార్షల్ ఆర్ట్స్ ద్వారా విద్యార్థులకు శారీర దృఢత్వం ,సమయపాలన అలవడడమే కాకుండా, మానసిక ఒత్తిడినిని నివారిం చుకుంటారని, తద్వారా విద్యలో మంచి భవిష్యత్ ఏర్పడుతుందని ఆయన అన్నారు. ఈ నెల 15 నుండిశిక్షణా తరగతులు ప్రారంభం కానున్నాయని, మరిన్ని వివరాలకు 98664 15912, 89192 37751, 8985636823 ఈ నంబర్లను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రైనర్లు వంగ శ్రీను, పోడాల రాజేష్, పొన్న శివ,జావిద్,రజాక్,చిలగాని శ్రీశాంత్,అక్కనపల్లిసాయి, హర్షిత, సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

## సెల్ఫీలతో కవిత బిజీ



**వరంగల్ ఈస్ట్, నవంబర్ 09 (జనం సాక్షి)**తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సెల్ఫీలు దిగుతూ బిజీగా కనిపించారు. జాగృతి జనం బాటలో భాగంగా వరంగల్ నగరానికి వచ్చిన కల్వకుంట్ల కవిత ఆదివారం ఉదయం వరంగల్ చారిత్రక శ్రీ భద్రకాళి దేవాలయాన్ని సందర్శించారు. భద్రకాళి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కల్వకుంట్ల కవితకు ఆలయ అర్చకులు ఆశీర్వచనాలు అందించారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన భక్తులు కల్వకుంట్ల కవితను చూడాలని ఆత్రుతతో పాటు ఆమెతో సెల్ఫీ దిగాలని ఉత్సాహం ఉండడంతో కవిత చిన్న పెద్ద పిల్లలతోపాటు మహిళలతోటి సెల్ఫీ దిగుతూ వారిని ఆనందింపజేశారు...

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నస్పూర్(జనంసాక్షి):నస్పూర్ కాలనీలోని నాగార్జున ఎవర్గ్రీన్ హై స్కూల్ 2003-04 బ్యాచ్ పదవ తరగతికి చెందిన పూర్వ విద్యా ర్థు సమ్మేళనం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. విద్యార్థులు గత స్మృతులను తెలు సుకొని ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పరమేశ్వర్, ఉపాధ్యా యుడు సత్యనారాయణ,విద్యార్థులు తిప్పని లింగమూర్తి,రఘు సదానందం,జ్యోతి,మీనా,స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

# చెంచుపల్లిలోఎమ్మెల్యే గండ్ర సత్తన్న పుట్టిన రోజు వేడుకలు



రేగొండ : నవంబర్ 09 ( జనం సాక్షి)భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పుట్టిన రోజు వేడుకలను పురస్కరించుకొని ఆదివారం గండ్ర సత్తన్న వీరాభిమాని జిల్లా కాంగ్రెస్ యువ నాయకులు, దామరంచ పల్లె గ్రామ అధ్యక్షులు మొట్టె కిరణ్ పటేల్ ఆధ్వర్యంలో చెంచుపల్లిలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే గండ్ర పుట్టినరోజు సందర్భంగా చెంచుపల్లి గ్రామానికి చెందిన విద్యార్థులకు నాలుగు సైకిళ్ళు, 50 బ్యాగులతో పాటు పెన్నులను కిరణ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు కలిసి అందజేశారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడే ఎమ్మెల్యే గండ్ర నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో ఉండాలని మరింత అభివృద్ధికి కృషి చేసేలా భగవంతుడు చూడాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పుల్లూరి బాబురావు, జిల్లా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గూటోజు కిష్టయ్య, ఉమ్మడి రేగొండమండల పార్టీ అధ్యక్షుడు ఇప్పకాయల నరసయ్య, సూధన బోయిన ఓం ప్రకాష్, మటక సంతోష్, పాత పెల్లి సంతోష్, పిఏసిఎస్ డైరెక్టర్ బొట్ల మధుసూదన్, బందారి రవి,చిగురు మామిడి కుమారస్వామి, బోయిని కుమార్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన మిత్రులు



పెద్దవంగర నవంబర్ 09(జనం సాక్షి )స్నేహాని కన్న మిన్న లోకాన లేదురా అన్నాడు ఒక కవి..ఆపదలో ఆదుకున్న వారే నిజమైన స్నేహితులు అన్న మాటలు నిజం చేస్తూ..మరణించిన స్నేహితుని కుటుంబాన్ని ఆదుకొని అండగా నిలిచారు తోటి మిత్రులు. పెద్దవంగర మండలంలోని పోచారం శివారు భద్రు తండాకు చెందిన ధరావత్ సోమని (41) ఇటీవల మరణించగా1997-98 పదో తరగతికి చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం స్నేహితుడి సోమని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుడి కుటుంబ సభ్యులకు రూ. 21.వేలను ఆర్థిక సహాయం అందజేశారు. మిత్రుడు సోమని మరణం తమను కలచివేసిందని ఆ కుటుంబానికి అండగా ఉండాలని ఉద్దేశంతో తమ వంతుగా ఈ సహకారం అందించినట్లు పేర్కొన్నారు తోటిమిత్రులు.ఈ కార్యక్రమంలో కొమరమల్లు, సంపత్, రాము, సోమన్న, శ్రీనివాస చారి, లక్ష్మణ్, మేనక, రోజా, లలిత, కళ్యాణి, నాగమణి, ఉదయ్, కుమార్, నరేష్ రమేష్, చంద్రశేఖర్, శ్రీను, సతీష్, శ్రీను, మురళి, సుధాకర్, రమేష్, రామకృష్ణ, గోపాల్, స్వామి, ఎర్రన్న, మహేందర్ తదితరులు పాల్గొన్నారు

# రాజీ పడడమే రాచమార్గం

మహదేవపూర్ :నవంబర్ 9 (జనంసాక్షి). పోలీస్ కేసులు ఉన్నవారు రాజీ పడడమే రాచమార్గమని ఎస్పై పవన్ కుమార్ తమ ప్రకటనలోతెలిపారు. ఈ నెల 15న భూపాల్ పల్లిజిల్లా కోర్టు సముదాయం నందు జాతీయ లోక్ అదాలత్ ఉంటుంది. కేసులు నమోదు అయ్యిండి కక్షిదారులు రాజీ మార్గం ద్వారా పరిష్కరించుకోగలరని లోక్ అదాలత్ ద్వారా కేసులపరిష్కారం ప్రజలకు లాభదాయకమైన అవకాశాన్ని వినియోగించుకోవాలని రాజీమార్గమే రాచమార్గమని లోక హదాలత్ ద్వారా పరిష్కరించుకునే విధముగా ముందుకు రావాలని ఎస్పై కోరినారు.

# అనాధ పిల్లలకు దుప్పట్లు పంపిణీ



శాయంపేట, నవంబర్ 9 ( జనం సాక్షి)భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు 59 వ పుట్టినరోజు సందర్భంగా పరకాల లోని సి ఎస్ ఐ అనాథ ఆశ్రమములోని పిల్లలకు 50 దుప్పట్లు,పెన్నులు, పండ్లు, పంపిణీ చేయడం జరిగిందని శాయంపేట కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమం లోపిఎసి డైరెక్టర్ శానం కుమారస్వామి, బిసి సెల్ మండల అధ్యక్షులు లడే రాజ్కుమార్, ఐ ఎన్ టి యు సి మండలఅధ్యక్షులు మారపెల్లి రాజేందర్, శాయంపేట గ్రామ అధ్యక్షులు రాజు వరద, కొత్తగట్టు సింగారం గ్రామ అధ్యక్షులు చిరంజీవి, మండల సీనియర్ నాయకులు చింతల రవిపాల్, కుమార్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన

# అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్




నిర్మల్ బ్యూరో, నవంబర్09,( జనంసాక్షి) జిల్లాలో బాల్యవివాహాల నిర్మూలనపై నేటి నుంచి ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు ప్రారంభించబోతున్నట్లు జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ ఆదివారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. ఐసిడిఎస్ అధికారులు బృందాలుగా ఏర్పడి, జిల్లాలోని వివిధ ప్రాంతాలలో బాల్య వివాహాల అనర్థాలు, నిర్మూలన అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఈనెల 14వ తేదీన జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో మొక్కలు నాటనున్నట్లు చెప్పారు. అదేవిధంగా 18 వ తేదీన గ్రామాలలో ర్యాలీల ద్వారా అవగాహన కల్పిస్తారని వివరించారు. 20వ తేదీ నుంచి డివిజన్ల వారీగా, వివాహ ఆహ్వాన పత్రికల ప్రింటింగ్ ప్రెస్, డీజే యజమానులు, పూజారులు, పాస్టర్లు, ఖాజీలతో సమావేశాలు నిర్వహిస్తామని అన్నారు. డిసెంబర్ ఒకటవ తేదీ వరకు వివిధ కార్యక్రమాల రూపేనా జిల్లా ప్రజల్లో బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, సంపూర్ణంగా బాల్యవివాహాలను అరికట్టేలా చర్యలు చేపట్టినట్లు అదనపు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## తప్పిపోయిన వ్యక్తి కోసం పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు

గూడూరు,నవంబర్09(జనంసాక్షి):మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం బ్రాహ్మణపల్లి గ్రామ పంచాయతీలోని హము తండాకు చెందిన ధరావత్ పూల్యా తండ్రి హేము, 75 సంవత్సరాలు అను వ్యక్తి గత మూడు నెలల క్రితం ఇంటి నుండి వెళ్లిపోవడం జరిగినది. ఎక్కడ వెతికిన ఆచూకీ దొరకకపోవడంతో ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్ లో దరఖాస్తు ఇవ్వడం జరిగినది.రవీందర్ ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి విచారణ చేయడం జరుగుతుందని ఎస్ఐ బి.గిరిధర్ రెడ్డి తెలిపారు.

# మండల ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడిగా కొమురవెల్లి చంద్రశేఖర్ గుప్త ఏకగ్రీవ ఎన్నిక



భీమదేవరపల్లి నవంబర్ 09(జనం సాక్షి హనుమ కొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామంలో ఆది వారం జరిగిన ఆర్యవైశ్య సంఘ సమావేశంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షు డిగా కొమురవెల్లి చంద్రశేఖర్ గుప్తను ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారుఈ సందర్భంగా సంఘ సభ్యులు అధ్యక్షునికి శాల తో సత్కరించారు.గౌరవాధ్యక్షులుగా ఆచూరి సదానందం, ఉపాధ్యక్షులుగా గన్ను శ్రీనివాస్,భూపతి విజయ్,ప్రధాన కార్యదర్శిగా ఆచూరి వెంకటరాజం, కోశాధికారిగా ఎర్రంశెట్టి ఉపేందర్,దోమకుట్ల రఘురాములు, అనంతుల సత్యనారాయణ, నాగమళ్ళ పూర్ణచందర్‌లను ఎన్నుకున్నారు.కార్యవర్గ సభ్యులుగా చొల్లేటి వేణు,సుద్దాల రాజేశం,చిదర శివకుమార్,గుండా తిరుపతి,వెలగందుల కృష్ణ మూర్తి,కొత్తకొండ అనిల్,గుండా శేఖర్, భూపతి సుధాకర్, భూపతి వీరన్న, తోడుపునూరి శ్రీనివాస్, అయితే రామచందర్‌లను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు.

# ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

## కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు

టేకుమట్ల నవంబర్ 09 జనంసాక్షిభూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జన్మదిన వేడుకలను టేకుమట్ల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు భారీ కేక్ కట్ చేసి మండల కేంద్రంలో వచ్చిన ప్రజలకు పండ్లు స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం సతీష్ గౌడ్ మాట్లాడుతూ, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రజల మనిషి అని, నాడు ఏ పదవి లేకుండా 20 సంవత్సరాలు ప్రజల మధ్య ఉండుకుంటూ ప్రభుత్వ పథకాలను అమలు చేయించడంలో ప్రజల పక్షాన పోరాడాడని, ప్రజల మన్నలు పొందిన జి ఎస్ ఆర్ అత్యధిక మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలుపొంది ముఖ్యమంత్రికి నియోజకవర్గ సమస్యలను విన్నవిస్తూ, కోట్ల నిధులను నియోజకవర్గానికి తీసుకోవచ్చి అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేస్తున్నాడని, రాబోయే రోజుల్లో భూపాలపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలపడమే లక్ష్యంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే సత్యనారాయణ రావు మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని మనసారా ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, జిల్లా నాయకులు యువజన కాంగ్రెస్ నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు ఎమ్మెల్యే అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# అయ్యా మా అయూష్ డాక్టర్ ఎక్కడా

# ఏడాదిగా అందుబాటులో లేని వైద్యుడు



మల్హర్,నవంబర్09(జనంసాక్షి)తాడిచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న ఆయుష్ విభాగంలోని ఆయుర్వేదిక్ డిస్పెన్సరీలో ఏడాదికి పైగా సేవలు నిలిచిపోయాయి. ఇక్కడ పనిచేసే సీనియర్ ఆయూష్ మెడికల్ ఆఫీసర్ డిప్యూటేషన్ పై వెళ్లడంతో కేవలం ఫార్మసిస్టు మాత్రమే విధులకు హాజరు అవుతున్న పరిస్థితి నెలకొంది, పలువురు దీర్ఘకాలిక వ్యాధులు ఉన్న రోగులు ఆయూష్ ఆయుర్వేద వైద్యం పై పిహెచ్ సి కి రాగా ఏడాది నుంచి ఆయూష్ డాక్టర్ రావడం లేదు అని చేపుతుండడంతో అయ్యా ఆయుష్ డాక్టర్ ఎక్కడ అని రోగులు అడుగుచున్నారు. ఆయుర్వేద వైద్యం కోసం వచ్చిన వారు చేసేది లేక వెనుదిరుగుతున్నారు. ప్రత్యామ్నాయంగా వైద్యుడిని అందుబాటులో ఉంచాల్సి ఉండగా, ఆ శాఖాధికారులు ఏడాదిగా ఎలాంటి చర్యలు చేపట్టక పోవడంతో తాడిచర్ల ఆయూష్ వైద్య డిస్పెన్సరీ అలంకారప్రాయంగా మిగిలింది. ఇప్పటికైనా ఆయూష్ ఉన్నతాధికారులు స్పందించి డాక్టర్ ను నియమించాలని ప్రజలు కోరుతున్నారు.